పెట్రోల్ బంక్‌ల వద్ద బారులు

నగరంలోని పెట్రోల్ బంక్‌లు మంగళవారం వాహనాలతో నిండిపోయాయి. బంక్‌ల వద్ద వాహనదారులు బారులు తీరారు. ట్రక్‌లు, లారీ డ్రైవర్లు సమ్మెకు దిగారని, దీంతో పెట్రోల్ సరఫరా నిలిచిపోతుందన్న ప్రచారంతో మధ్యాహ్నానికి కొన్ని పెట్రోల్ బంక్‌లు మూసేశారు. ధర్నా మూడు రోజులపాటు ఉంటుందని సామాజిక మాధ్యమాల ద్వారా తెలియడంతో వాహనదారులు పెట్రోల్ బంక్‌లకు పోటెత్తారు. క్యూ లైన్‌లు రోడ్ల మీదకు రావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయి.

-బంజారాహిల్స్/ఎర్రగడ్డ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి)


ఫిలింనగర్ పెట్రోల్ బంక్ వద్ద బారులు తీరిన వాహనదారులు


జూబ్లీహిల్స్‌లో రోడ్డుపై నిలిచిన వాహనాలు


బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12లో ఓ వైపు రోడ్డు మూసి రెండో వైపు అనుమతిస్తున్న ట్రాఫిక్ పోలీసులు


ఎర్రగడ్డలో బారులు తీరిన వాహనదారులు


ఎర్రగడ్డలో పెట్రోల్ బంక్ మూసేసినా వేచి చూస్తున్న వాహనదారులు



మంత్రి సీతక్కను సత్కరిస్తున్న నిర్వాహకులు

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

● మంత్రి సీతక్క

రవీంద్రభారతి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): విద్య అవసరాన్ని గుర్తించి మహిళా లోకానికి విద్యనందించిన గొప్ప ఆదర్శవంతురాలు సావిత్రిబాయి పూలే అని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో సావిత్రిబాయి పూలే ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్, భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమెన్ అచీవ్‌మెంట్ అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క పురస్కార గ్రహీతల్ని సత్కరించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనలాంటి ఎంతోమందికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తిప్రదాత అని అన్నారు. సావిత్రిబాయి పేరిట అవార్డులు అందజేయడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, ఆరేపల్లి రాజేందర్, మేకల కీర్తి, సంస్థ అధ్యక్షురాలు మాధవి అవార్డు గ్రహీతల్ని సత్కరించారు.

ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై వినతి

హైదరాబాద్ సిటీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలు ట్రాన్స్‌జెండర్లకు అందేలా చూడాలని క్వీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్, మోన్‌ఫోర్డ్ సోషల్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు ముకుందమాల, వర్గీస్ థేకెనాథ్ మంగళవారం ప్రజాపాలన కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు. ఆర్టీసీలో ట్రాన్స్‌జెండర్లకు ఉచిత ప్రయాణం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్‌పై రాయితీ, నెల వారీ ఆర్థిక సహాయం కూడా వర్తింపచేయాలని కోరారు. చాలామందికి రేషన్‌కార్డు ల్లేవని, పథకాల దరఖాస్తుకు వారికి అందుబాటులో ఉన్న గుర్తింపు కార్డులను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. అభయహస్తం దరఖాస్తుల స్వీకరణకు ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని కోరారు. తమ వినతిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ముకుందమాల తెలిపారు.

ఫిబ్రవరి 11న రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్

బంజారాహిల్స్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆడపిల్లల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని సేవా భారతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11న గచ్చిబౌలి స్టేడియంలో రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ పేరిట 8వ ఎడిషన్ కింద రన్ నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు డి.దుర్గారెడ్డి, ఎగ్జిక్యూటి సభ్యులు ఉషాఅయ్యర్ ఓ ప్రకటనలో తెలిపారు. 5కే, 10కే, 21కే విభాగాల్లో జరిగే ఈ రన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని సేవాభారతి కిశోరి వికాస్ యోజన ప్రాజెక్ట్ ద్వారా నగరంలోని మురికివాడల ఆడపిల్లల అభ్యున్నతికి ఉపయోగించనున్నట్టు వారు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తమ వెబ్ సైట్‌లోగాని, 9618036965లోగాని సంప్రదించాలని వారు సూచించారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్స్ సంస్థ ప్రతినిధి మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బంగారు తల్లి పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎలా అధిగమించాలో పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్‌లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కమల్‌సింగ్, బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ సంస్థ సభ్యులు ఉష, కస్తూరి, నీరజ, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కుమార్తె సహ తల్లి అదృశ్యం


సాలుభాయ్, భబిత(ఫైల్)

తార్నాక, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో తల్లీకూతురు అదృశ్యమయ్యారు. మంగళవారం ఓయూ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తార్నాకలోని క్రియేటివ్ విజన్ అపార్ట్‌మెంట్‌లో మూడు సంవత్సరాలుగా నివాసముంటున్న ఎం.సాలుభాయ్(28) డిసెంబర్ 26న భర్త సురేష్‌నాయక్‌తో గొడవ పడింది. కూతురు భబిత(3)ను తీసుకుని ఆవేశంతో ఇంట్లో నుంచి ఆమె వెళ్లిపోయింది. సురేష్‌నాయక్ తండ్రి అనారోగ్యంతో డిసెంబర్ 29న హైదరాబాద్‌లో మరణించడంతో అంత్యక్రియలు చేసేందుకు అతడు సొంతూరు అనంతపురం జిల్లా గుంతకల్ దగ్గరలోని వెంకటపల్లి తండాకు వెళ్లాడు. అమ్మాయి కుటుంబ సభ్యులు 'సాలుబాయ్ ఏదీ.. కనబడత లేదు' అని సురేష్‌నాయక్‌ను అడిగారు. తమ మధ్య గొడవ జరగడంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని, 'మీ ఇంటికే వచ్చిందేమో' అని అనుకున్నానని అన్నాడు. ఈ మేరకు మంగళవారం ఓయూ పోలీస్‌స్టేషన్‌లో అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని యువకుడి మృతి

రాయదుర్గం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. గచ్చిబౌలి ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండకు చెందిన రోహిత్‌రెడ్డి(31) రెండేళ్ల క్రితం నగరానికి వచ్చి గౌలిదొడ్డిలో నివసిస్తూ ఓ కంపెనీలో సేఫ్టీ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం తెల్లవారు జామున ద్విచక్రవాహనంపై గౌలిదొడ్డి నుంచి గచ్చిబౌలి వెళ్తున్నాడు. ఐఎస్‌బీ గేటు ఎదుట వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు అతడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.


రోహిత్‌రెడ్డి (ఫైల్)

మేనేజ్ - ఎన్ఐఆర్‌డీపీఆర్‌ల మధ్య ఒప్పందం

రాజేంద్రనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీరాజ్(ఎన్ఐఆర్‌డీపీఆర్)లు మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇరు సంస్థల డైరెక్టర్ జనరల్స్ డాక్టర్ పి.చంద్రశేఖర, డాక్టర్ జి.నరేంద్రకుమార్ ఒప్పంద పత్రాలు స్వీకరించారు. గ్రామీణ ప్రజల అభివృద్ధి కోసం రెండు సంస్థలు కలసి పనిచేయనున్నాయి. గ్రామాల్లో వ్యవసాయం, అభివృద్ధిపై గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జీపీడీపీ)తో ముందుకు వెళ్లనున్నాయి. మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్న వారికి మేలు చేసే విధంగా నడుచుకుంటాయి. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం), మహిళా స్వయం సహాయక సంఘాలు, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీలు కలిసి పనిచేయనున్నాయి.


అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న డాక్టర్ చంద్రశేఖర, డాక్టర్ నరేంద్రకుమార్

ప్రజా పాలనలో ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దు

● టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్

ఎర్రగడ్డ/యూసుఫ్‌గూడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ఉచితంగానే అందజేస్తుందని, ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డలోని అభయహస్తం దరఖాస్తు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ పారదర్శకంగా సేవలందించాలని అధికారులకు సూచించారు. ప్రజలు దళారులను నమ్మకుండా అధికారులను సంప్రదించి దరఖాస్తులను అందజేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూదల రవిగౌడ్, ఉపాధ్యక్షులు మహ్మద్ మోసిన్ ఖురేషి, పేగడ ఆకాష్, తదితరులు పాల్గొన్నారు. కాగా, యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని దరఖాస్తు కేంద్రాలను నోడల్ అధికారి శైలజ, యూసుఫ్‌గూడ సర్కిల్-19 డీఎంసీ సేవా ఇస్లావత్ పరిశీలించారు.


అధికారులతో మాట్లాడుతున్న అజారుద్దీన్

ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

పంజాగుట్ట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల కోసం ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజాహరుద్దీన్ విజ్ఞప్తి చేశారు. జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 పరిధిలోని వెంగళరావునగర్, రెహ్మత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ, షేక్‌పేట డివిజన్లలో అభయహస్తం దరఖాస్తు కేంద్రాలను ఆయన మంగళవారం సందర్శించారు. దరఖాస్తు ఫారాల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అసదుద్దీన్, భవానీశంకర్, కృష్ణవేణి, షేక్ షరీఫ్, అశోక్, మొహిసిన్, రవిగౌడ్, తదితరులు ఉన్నారు.

గ్రామీణ స్థాయిలో నైపుణ్యం వెలికితీయాలి : జేపీ


జేపీని సన్మానిస్తున్న ప్రగతి అసోసియేషన్ నిర్వాహకులు

అమీర్‌పేట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్థాయిలో నైపుణ్యం, శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు వీలుగా అనువైన నాయకత్వాన్ని బలపరిచే దిశగా స్వచ్ఛంద సంస్థలు పని చేయాల్సిన అవసరం ఉందని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్‌నారాయణ పేర్కొన్నారు. ఈ దిశగా ప్రగతి అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ కృషిని జేపీ ప్రశంసించారు. అమీర్‌పేటలోని హోటల్ సితారలో మంగళవారం ప్రగతి అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ వ్యవస్థాపకులు బేతాళ వీరాస్వామి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేపీ మాట్లాడారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అడుగంటిన నేపథ్యంలో గ్రామ, పట్టణ స్థాయిలో నైపుణ్యం, ఉపాధి అవకాశాల పెంపునకు అక్కడి వారిని చైతన్య వంతులను చేసేందుకు అనుకూలమైన కార్యాచరణతో స్వచ్ఛంద సంస్థలు ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. సరిగ్గా అటువంటి లక్ష్యాలనే నిర్దేశించుకుని గ్రామాల ప్రగతి దిశగా కార్యక్రమాలు చేపడుతున్న ప్రగతి సంస్థ ప్రతినిధులను జేపీ అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కారుమంచి గణేశ్, లోక్‌సత్తా పార్టీ తెలంగాణ అధ్యక్షులు తమ్మనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవీంద్ర, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్, ఓడీఎల్ పద్ధతిలో ప్రోగ్రామ్‌లు అందించాలి

● వీసీ ప్రొ.కె.సీతారామారావు

హైదరాబాద్ సిటీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్, ఓడీఎల్ పద్ధతిలో విద్యార్థులకు ప్రోగ్రామ్‌లు అందించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కె.సీతారామారావు అన్నారు. అంబేడ్కర్ వర్సిటీ 2024 డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని ఉద్యోగులను ఆదేశించారు. ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొ.ఏవీఆర్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సేవలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల విభాగాల అధిపతులు, డీన్లు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరించిన వీసీ ప్రొ.సీతారామారావు, ప్రొ.ఘంటా చక్రపాణి, తదితరులు

మల్లన్న కల్యాణం సంప్రదాయం ప్రకారం జరిపించాలి

● ఓయూ విద్యార్థి నాయకుడు కురుమ శ్రీశైలం

పంజాగుట్ట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కొమురవెల్లి గ్రామంలో వెలసిన గొల్ల కురుమల ఆరాధ్య దైవం కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణాన్ని గొల్ల కురుమల బండారు (పసుపు) సంప్రదాయం ప్రకారం జరిపించాలని తెలంగాణ గొల్ల కురుమ సంఘం, ఓయూ విద్యార్థి నాయకుడు కురుమ శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓయూ జేఏసీ నాయకుడు ఎం.చంద్రశేఖర్ యాదవ్, సంతోష్‌యాదవ్, ప్రసాద్‌యాదవ్‌తో కలిసి మాట్లాడారు. తమ తాత, ముత్తాతల కాలం నుంచి బండారు(పసుపు) సంప్రదాయం ప్రకారం మల్లన్న కల్యాణాన్ని నిర్వహించే వారన్నారు. గడచిన 30 సంవత్సరాలుగా ఆగమశాస్త్రమని చెప్పి విభూతితో పూజలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఆలయంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీశైలం


నగరానికి తొలిసారి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షికి ఆహ్వానం పలుకుతున్న ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ రోహిణ్‌రెడ్డి
● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి


నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మనోజ్ యాదవ్
● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి


న్యూ ఇయర్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన దళితరత్న డాక్టర్ ఎన్ఎస్‌కే పేగడ రాజు, తదితరులు
● ఎర్రగడ్డ, ఆంధ్రజ్యోతి


న్యూ ఇయర్ సందర్భంగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన బీఆర్ఎస్ పార్టీ అమీర్‌పేట డివిజన్ నాయకులు లలితాగోపీ చౌహాన్, గులాబ్ సింగ్, హరిసింగ్ జాదవ్, జగత్‌సింగ్‌లు
● అమీర్‌పేట, ఆంధ్రజ్యోతి


నూతన సంవత్సరం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, స్వీట్ బాక్స్‌లు అందజేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, చిత్రంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య, బీఆర్ఎస్ నాయకులు
- పంజాగుట్ట, ఆంధ్రజ్యోతి


ప్రజా పాలనలో దరఖాస్తుల తీరును గమనిస్తున్న వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి
● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి


క్రీడాకారిణి షేక్ జైనాబ్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

క్రీడాకారిణికి సన్మానం

హైదర్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన జాతీయ త్రోబాల్ చాంపియన్ షిప్‌లో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించి రన్నరప్‌గా నిలిచిన హైదర్‌నగర్ డివిజన్ సెవెన్‌హిల్స్‌కి చెందిన క్రీడాకారిణి షేక్ జైనాబ్‌ను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలన్నారు. డివిజన్ ఉపాధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులతో కొండా విజయ్‌కుమార్ తదితరులు

మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో రంగారెడ్డి జిల్లాకు పతకాలు

చందానగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలో గతనెల 30, 31 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో 111 పతకాలు సాధించి రంగారెడ్డి జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలవడంతో అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 43 బంగారు, 33 రజత, 35 కాంస్య పతకాలు సాధించారన్నారు. పతకాలు సాధించిన వారిలో పీజేఆర్ స్టేడియంలో శిక్షణ పొందేవారు ఎక్కువగా సంఖ్యలో ఉన్నారు. ఏసురత్నం, మానస, నాగలక్ష్మీ బంగారు పతకాలు సాధించిన వారిలో ఉన్నారు.



ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ సామల హేమ తదితరులు

ఎమ్మెల్యేను కలిసిన కార్పొరేటర్లు

బౌద్ధనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం పురస్కరించుకుని సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్‌ను మంగళవారం పలువురు కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేటర్లు సామల హేమ (సీతాఫల్‌మండి), కంది శైలజ (బౌద్ధనగర్)తో పాటు మాజీ కార్పొరేటర్ కందినారాయణ, ముఖ్యనాయకులు కరాటేరాజు, సుంకు రామచందర్, ఓడియన్ శ్రీను, అశోక్‌గౌడ్, కేపీ యాదవ్ తదితరులు పద్మారావుగౌడ్‌కు స్వీట్లు, పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చిలకలగూడ : నూతన సంవత్సరం పురస్కరించుకుని సికింద్రాబాద్, శాసన సభ్యుడు పద్మారావుగౌడ్‌ను మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత, బీఆర్ఎస్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సత్కరించారు.

మేనేజ్ - ఎన్ఐఆర్‌డీపీఆర్‌ల మధ్య అవగాహన ఒప్పందం



అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న డాక్టర్ పి.చంద్రశేఖర, డాక్టర్ జి.నరేంద్రకుమార్

రాజేంద్రనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్)లు మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇరు సంస్థల డైరెక్టర్ జనరల్స్ డాక్టర్ పి.చంద్రశేఖర, డాక్టర్‌జి.నరేంద్రకుమార్ ఒప్పంద పత్రా లు స్వీకరించారు. గ్రామీణ ప్రజల అభివృద్ధి కోసం రెండు సంస్థలు కలసి పనిచేయనున్నాయి. గ్రామాల్లో వ్యవసాయం, అభివృద్ధిపై గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జీపీడీపీ)తో ముందుకువెళ్లనున్నాయి. మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్న వారికి మేలు చేసే విధంగా నడుచుకుంటాయి. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం), మహిళా స్వయం సహాయక సంఘాలు, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీలు కలసి పనిచేయనున్నాయి.



అడ్డగుట్టలో పిల్లలకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఆర్‌పీఎఫ్ బృందం

డ్రాపవుట్ పిల్లల్ని బడిలో చేర్పించిన సీఆర్‌పీఎఫ్

అడ్డగుట్ట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బడికి వెళ్లకుండా ఇంటి వద్దనే కాలయాపన చేస్తున్న డ్రాపవుట్ పిల్లల్ని మళ్లీ బడిలోకి చేర్పించేందుకు బాలల పరిరక్షణ వేదిక బృందం అంబేద్కర్‌నగర్, అడ్డగుట్టలోని పలు బస్తీలలో పర్యటించారు. అంబేద్కర్‌నగర్, అడ్డగుట్ట ఏబీసీడీ తుకారాంగేట్ పరిసర ప్రాంతాల్లో బడికి పోకుండా ఇంటి వద్ద ఉంటూ కాలయాపన చేస్తున్న 16 మంది పిల్లల్ని మళ్లీ అడ్డగుట్ట, అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ బడిలో చేర్పించారు. పాఠశాలలో ఉచిత బోధన, ఉచితంగా పుస్తకాలు, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఉన్నాయంటూ పిల్లలకు ధైర్యం చెప్పి మళ్లీ బడిలో చేర్పించడంతో ఆయా పిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక ప్రాజెక్ట్ అధికారి సీ.హెచ్.లక్ష్మీనారాయణ, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి సువర్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నెలకు వినతిపత్రం అందజేస్తున్న సంజీవయ్యకాలనీ వాసులు అశోక్, సదా

సంజీవయ్య కాలనీ కమ్యూనిటీహాలు అభివృద్ధికి కృషి : వెన్నెల

బోయిన్‌పల్లి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డు పరిధిలోని బోయిన్‌పల్లి సంజీవయ్యకాలనీలో గల కమ్యూనిటీ హాళ్లను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నెల పేర్కొన్నారు. బోయిన్‌పల్లి ప్రాంతంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తులు ప్రజలకు చేరుతున్నాయా లేదా అనే విషయాలను తెలుసుకోవడానికి మంగళవారం కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నెల స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సదా ఆధ్వర్యంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ క్రమంలో బోయిన్‌పల్లి సంజీవయ్య కాలనీవాసులు కమ్యూనిటీహాళ్లలో ఉన్న పెండింగ్ పనులను పూర్తిచేయించాలని అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ఆమెకు స్థానిక నేత అశోక్ వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆమె అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాలరాజ్ యాదవ్, రాజు, ముఖేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



డా.బీ.ఆర్ అంబేద్కర్ వర్సిటీ 2024 డైరీని ఆవిష్కరించిన వీసీ ప్రొ.కే.సీతారామారావు, అకడమిక్ డైరెక్టర్ ప్రొ.ఘంటా చక్రపాణి

ఆన్‌లైన్, ఓడీఎల్ పద్ధతిలో ప్రోగ్రామ్‌లు అందించాలి

వీసీ ప్రొ.కే.సీతారామారావు

హైదరాబాద్ సిటీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్, ఓడీఎల్ పద్ధతిలో విద్యార్థులకు ప్రోగ్రామ్‌లు అందించేందుకు ఉద్యోగులు కృషిచేయాలని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కే.సీతారామారావు అన్నారు. అంబేద్కర్ వర్సిటీ 2024 డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని ఉద్యోగులను ఆదేశించారు. ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొ.ఏవీ.ఆర్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సేవలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల విభాగాల అధిపతులు, డీన్లు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



పెట్రోల్ బంకుల వద్ద క్యూ కట్టిన వాహనదారులు



బోయిన్‌పల్లిలోని బాపూజీనగర్ పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ కోసం వాహనదారులు



తిరుమలగిరి చౌరస్తాలోని పెట్రోల్ బంక్ వద్ద రద్దీ

పెట్రోల్ కోసం పడిగాపులు

పలు బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు ● నిరాశతో వెనుదిరిగిన వాహనదారులు



ఎర్రగడ్డలో బారులు తీరిన వాహనదారులు

సికింద్రాబాద్ జోన్ బృందం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ట్రక్‌లు, లారీలు సమ్మె కారణంగా మూడు రోజుల పాటు పెట్రోల్ బంకులు బందుంటాయనే ప్రచారం నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం నుంచే భారీ సంఖ్యలో ద్విచక్రవాహనదారులు, కార్లు, ఆటోల యజమానులు పెట్రోల్, డీజిల్ కోసం బంకుల వద్దకు క్యూ కట్టారు. సమ్మె ఎన్ని రోజులు ఉంటుందోననే అనుమానంతో చాలా మంది వాహనదారులు ట్యాంకులు ఫుల్ చేయించుకున్నారు. కొందరు వాహనదారులు డబ్బాలలో నింపుకుని పోయారు. దీంతో బంకుల్లో పెట్రోల్, డీజిల్ ఖాళీ అవడంతో కొన్ని బంకుల వద్ద మధ్యాహ్నం నుంచే నోస్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో వాహనదారులు నిరాశతో వెనుదిరగగా, మరికొన్ని బంకుల వద్ద పెట్రోల్ కోసం స్వల్ప గొడవలు కూడా జరిగాయి. పలు పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు క్యూకట్టారు.



ఫిలింనగర్ పెట్రోల్ బంక్ వద్ద బారులు తీరిన వాహనదారులు



సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్ పెట్రోల్ బంకు వద్ద వాహనదారులు



సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద పెట్రోల్ బంక్ వద్ద..



సంగీత్ రోడ్‌లోని పెట్రోల్ బంక్ వద్ద

మెరుగైన విధుల ద్వారా ప్రజల మన్ననలు పొందాలి

కంటోన్మెంట్ అధికారులకు సీఈఓ మధుకర్ నాయక్ సూచన

అడ్డగుట్ట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మరింత మెరుగ్గా విధులు నిర్వహించడం ద్వారా కంటోన్మెంట్ ప్రజల మన్ననలు పొందాలని అధికారులకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్ సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు గోపాలకృష్ణదాస్, బాలకృష్ణ, రాజేశ్వర్ తదితరులు మంగళవారం మధుకర్ నాయక్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ నాయక్ మాట్లాడుతూ కంటోన్మెంట్‌లోని ప్రజాసమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తుండాలని, అభివృద్ధి పనులపై నిరంతరం దృష్టి సారించాలని వారికి సూచించారు. కాగా కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మైనారిటీ నాయకుడు షకీబ్ తదితరులు మధుకర్ నాయక్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కుమార్తె సహా తల్లి అదృశ్యం



ఎం.సాలుభాయ్, బబిత

తార్నాక, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో తల్లీకూతురు అదృశ్యమయ్యారు. మంగళవారం ఓయూ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తార్నాకలోని క్రియేటివ్ విజన్ అపార్ట్‌మెంట్‌లో మూడు సంవత్సరాలుగా నివాసముంటున్న ఎం.సాలు భాయ్(28) డిసెంబర్ 26న భర్త సురేష్ నాయక్‌తో గొడవపడింది. కూతురు బబిత(3)ను తీసుకుని ఆవేశంతో ఇంట్లో నుంచి ఆమె వెళ్లిపోయింది. సురేష్ నాయక్ తండ్రి అనారోగ్యంతో డిసెంబర్ 29న హైదరాబాద్‌లో మరణించడంతో అంత్యక్రియలు చేయడానికి అతను సొంతూరు అనంతరపురం జిల్లా గుంతకల్ దగ్గరలోని వెంకటపల్లి తండాకు వెళ్లాడు. అమ్మాయి కుటుంబ సభ్యులు 'సాలుబాయ్ ఏదీ.. కనబడతలేదు' అని సురేష్‌నాయక్‌ను అడిగారు. తమ మధ్య గొడవ జరగడంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని, 'మీ ఇంటికే వచ్చిందేమో' అని అనుకున్నానని అన్నాడు. ఈ మేరకు మంగళవారం ఓయూ పోలీస్‌స్టేషన్‌లో అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజుకి సత్కారం

నూతన సంవత్సరం పురస్కరించుకుని చిలకలగూడ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజుని బీఆర్ఎస్‌నాయకుడు యం.చంద్రశేఖర్ రావు, కార్యకర్తలు కలిశారు.

\- చిలకలగూడ, ఆంధ్రజ్యోతి

మల్లన్న కల్యాణం సంప్రదాయం ప్రకారం జరిపించాలి

ఓయూ విద్యార్థి నాయకుడు కురుమ శ్రీశైలం

పంజాగుట్ట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కొమురవెల్లి గ్రామంలో వెలసిన గొల్ల కురుమల ఆరాధ్య దైవం కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణాన్ని గొల్ల కురుమల బండారు (పసుపు) సంప్రదాయం ప్రకారం జరిపించాలని తెలంగాణ గొల్ల కురుమ సంఘం, ఓయూ విద్యార్థి నాయకుడు కురుమ శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓయూ జేఏసీ నాయకుడు ఎం.చంద్రశేఖర్ యాదవ్, సంతోష్‌యాదవ్, ప్రసాద్‌యాదవ్‌తో కలిసి మాట్లాడారు. తమ తాత, ముత్తాతల కాలం నుంచి బండారు (పసుపు) సంప్రదాయం ప్రకారం మల్లన్న కల్యాణాన్ని నిర్వహించేవారన్నారు. గడచిన 30 సంవత్సరాలుగా ఆగమశాస్త్రమని చెప్పి విభూతితో పూజలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఆలయంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి : తలసాని



ప్రజాసమస్యలను తెలుసుకొంటున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

పద్మారావునగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిరంతరం కృషిచేస్తున్నానని సనత్‌నగర్ శాసన సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన బన్సీలల్‌పేట్‌లో అధికారులతో కలసి పర్యటించారు. మొదట బీజేఆర్ నగర్‌లోని అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 10.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్ పనులను ప్రారంభించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎంసీహెచ్ క్వార్టర్స్‌లో కేక్ కట్ చేశారు. డీ క్లాస్ బస్తీలో కమ్యూనిటీహాలుకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పర్యటన సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అనేక సమస్యలను తలసాని దృష్టికి తెచ్చారు. ఎలక్షన్ కోడ్ కారణంగా పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, త్వరలోనే అన్ని పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలియజేసారు.కార్యక్రమంలో వివిధ శాఖలఅధికారులు, బీఆర్ఎస్ నాయకులుపాల్గొన్నారు.

ఆర్థిక పరిపుష్టి..

మౌలిక సదుపాయాలు

- ఇవే 'కంటోన్మెంట్' లక్ష్యాలు
- కొత్త ఏడాది ప్రణాళికపై నజర్

ఒకవైపు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించడం, మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాబట్టడం, ఇంకోవైపు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, అభివృద్ధి పనులు చేపట్టడం. నూతన సంవత్సరంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు యంత్రాంగం నిర్దేశించుకున్న లక్ష్యాలివి. గడిచిన ఏడాదితో పోలిస్తే ప్రజలకు మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించాలని, మౌలిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, దీర్ఘకాలిక ప్రాజెక్టులను చేపట్టేందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తోంది.

\- సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి

దేశంలోని అన్ని కంటోన్మెంట్లలోకెల్లా అతి పెద్దదైన సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను ఇతర కంటోన్మెంట్లకు ఆదర్శంగా తీర్చిదిద్దడంపై కసరత్తు ప్రారంభించింది. 8వార్డులుగా ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో మొత్తం ఐదు లక్షల వరకు జనాభా ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నడిబొడ్డున ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో వందల సంఖ్యలో కాలనీలు, బస్తీలు ఉన్నాయి. కేంద్ర రక్షణ శాఖ ఆధీనంలో ఉండడంతో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడంలేదన్న విమర్శలు ఉన్నాయి. అయితే, కంటోన్మెంట్ సొంతంగా నిధులు సమకూర్చుకుంటూ, మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు వెచ్చించుకోవలసి ఉంటుంది. దశాబ్దాలుగా బోర్డుకు కీలక ఆదాయ వనరులుగా ఉన్న ఆక్ట్రాయ్, టోల్ ట్యాక్స్ రద్దు కావడంతో 20 కోట్ల రూపాయల మేర ఖజానాకు గండి పడింది. దాంతో అభివృద్ధి పనులపై పెను ప్రభావమే పడింది. గడిచిన కొద్ది సంవత్సరాలుగా ఆచితూచి అభివృద్ధి పనులు చేపట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ ఏడాది ఆర్థికంగా మరింత బలపడాలని, అభివృద్ధిపై దృష్టి సారించాలని భావిస్తున్నారు.

వారిపైనే ఆశలు :

కంటోన్మెంట్ పట్ల అటు సీఎం రేవంత్‌రెడ్డికి, ఇటు సీఈఓగా నియమితులైన అజిత్‌రెడ్డికి పూర్తి అవగాహన ఉండడం, వారిద్దరి కాంబినేషన్‌లో గతంలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేస్తున్నారు. త్వరలోనే రేవంత్‌రెడ్డి, అజిత్‌రెడ్డిలను కలిసి, కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా చేస్తున్న రీతిలో బొల్లారంలోని కంటోన్మెంట్ ఆస్పత్రికి మందులు సరఫరా చేయాలని, కొన్ని కేటగిరీల ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేయనున్నారు. తిరుమలగిరి చెరువు సుందరీకరణ పనులను రాష్ట్ర ప్రభుత్వం-కంటోన్మెంట్ నిధులతో త్వరలోనే వేగవంతం చేసే అంశాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లనున్నారు.



కంటోన్మెంట్ ఆస్పత్రి

అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు జీహెచ్ఎంసీ పట్టించుకోని 20కిపైగా రోడ్ల నిర్వహణ విషయాన్ని చర్చించనున్నారు. రాష్ట్ర విభజనకు ముందు ఉన్నట్టుగానే ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ ట్యాక్స్ (టీపీటీ) మొత్తం రిజిస్ట్రేషన్ శాఖ నుంచి నేరుగా కంటోన్మెంట్ ఖజానాకు చేరేలా చూడాలని ప్రతిపాదించనున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలసిన 80కోట్ల టీపీటీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరనున్నారు. జీఎస్టీ కారణంగా టోల్‌ట్యాక్స్, ఆక్ట్రాయ్ రద్దయినప్పటికీ, జీఎస్టీ నుంచి తమ వాటా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావడం లేదన్న వాస్తవాన్ని రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. మరోవైపు స్థానికంగా ఆర్థిక వనరులను పెంచుకోవడంపై దృష్టి సారించాలని మధుకర్ నాయక్ యోచిస్తున్నారు.

ప్రస్తుతం కంటోన్మెంట్‌లో ఆస్తిపన్ను వసూలు చేయని కట్టడాలు ఆరు వేల వరకు ఉంటాయని అంచనా వేశారు. వీటన్నింటిని ఆస్తిపన్ను పరిధిలోకి తీసుకురావడం ద్వారా రాబడి పెంచుకోవాలని నిర్ణయించారు.

ప్రణాళికలు సిద్ధం



డి.మధుకర్‌నాయక్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.మధుకర్‌నాయక్ తగిన ప్రణాళికలు సిద్ధం చేశారు. కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ సహకారంతో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల కోసం యత్నిస్తూనే, రాష్ట్ర ప్రభుత్వ మద్దతు కోసం యత్నిస్తున్నారు. ముఖ్యంగా స్థానిక మల్కాజిగిరి లోక్‌సభ సభ్యునిగా ఉన్న రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం, మొన్నటి వరకూ కంటోన్మెంట్ సీఈఓగా ఉన్న అజిత్‌రెడ్డి తాజాగా ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా నియమితులు కావడంతో.. గతంతో పోలిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం పుష్కలంగా ఉంటుందని మధుకర్ నాయక్ ఆశిస్తున్నారు.